# Report

**ప్రియమైన మిత్రులారా!**

వార్వా నివాస్ మహాసభ ఈరోజు (12.06.2022) మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పేరున నిర్మించబడిన విజ్ఞాన కేంద్రం లో జరుపుకోవడం చాలా ఆనందం గా వుంది. ఈ మహాసభకు విచ్చేసిన అతిధులకు, సిటీ నలుమూలల నుండి హాజరైన ప్రతినిధులు, పరిశీలకులు అందరికీ సుస్వాగతం. గత మహాసభ.......... లో జరిగింది. అప్పటి నుండి ఇప్పటివరకూ మనం మనం ఎదుర్కొన్న సమస్యల్లో బీచ్ లో అండర్ గ్రౌండ్ పార్కింగ్ తో సహా ఇంటిగ్రేటెడ్ మ్యూజియం, ఆస్తి పన్ను, చెత్త సేకరణ ఛార్జీలు ప్రధానమైనవి. మెయింటెనెన్స్ చార్జీలపై GST, అపార్ట్మెంట్ ల కొనుగోలు చార్జీలపై GST పెంపుదల, కొంతమందికి ఇంటిపన్ను హేతురహితంగా పెంచడం వంటి ఇతర సమస్యలు కూడా ఉన్నాయి.

**బీచ్ ప్రైవేటీకరణ యత్నాలు :**

ఇంటిగ్రేటెడ్ మ్యూజియం, అండర్ గ్రౌండ్ పార్కింగ్ వంటి హంగులతో బీచ్ ను ప్రైవేటు వారి హస్తగతం చెయ్యడానికి అప్పటి రాష్ట్రం ప్రభుత్వం పూనుకుంది. కుర్సురా సబ్మెరైన్, TU 142 ను కలుపుకొని, ఇంటిగ్రేటెడ్ మ్యూజియం నిర్మించాలని ప్రతిపాదించింది. దీనికి ముందే లులూ మాల్ కోసం కొంత స్థలాన్ని కేటాయించారు. దీని వల్ల బీచ్ లో రద్దీ ఇంకా పెరుగుతుంది. బీచ్ లో పార్కింగ్ సమస్య కాకుండా అండర్ గ్రౌండ్ పార్కింగ్ ప్రతిపాదన చేసింది. కానీ ఈ నిర్మాణాలు జరిగితే ఆ ప్రాంతమంతా ప్రైవేటు పరం అవుతుంది. కార్పొరేట్ల హస్తగతమవుతుంది. బీచ్ కున్న సహజత్వం పోతుంది. అసలు సముద్రానికి, బీచ్ రోడ్డు కి మధ్య పెద్ద పెద్ద నిర్మాణాలు చెయ్య రాదనే ఆంక్షలు కూడా వున్నాయి. బీచ్ బ్యూటిఫికేషన్, పార్కింగ్ ప్లేస్ అవసరాలను ముందు పెట్టి నగరానికి అత్యంత ప్రాముఖ్యమైన బీచ్ ను పూర్తిగా కార్పొరేట్లపరం చెయ్యడం చాలా అన్యాయం. ఇది గాని అమలు జరిగి ఉంటే విశాఖ లోని, విశాఖ ను సందర్శిస్తున్న అశేష సామాన్య ప్రజానీకానికి అందమైన విశాఖ బీచ్ అందుబాటులో ఉండేది కాదు. వుడా పబ్లిక్ హియరింగ్ లో వార్వా ఈ ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకించింది. వివిధ రంగాల ప్రజలను సమీకరించి నిరసన ప్రదర్శనలు నిర్వహించింది. RK బీచ్ నుండి వుడా పార్క్ వరకు అందంగా, ఆహ్లాదకరంగా తయారు చేసిన బీచ్ ను ప్రైవేటు పరం చేయవద్దని, మ్యూజియం నిర్మించడానికి ఇతర ప్రాంతాలు ఎంపిక చెయ్యాలని వార్వా పోరాడింది. ఫలితంగా RK బీచ్ కాపాడుకున్నాము. ఇది వార్వా నివాస్ సాధించిన విజయం.

పన్ను మార్పులు , యూజర్ చార్జీలు:

రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ 23.2020 వ తేదీన ఇంటి పన్ను ను ఆస్తి పన్నుగా మార్చుతూ, పౌర సేవలకు యూజర్ చార్జీలను అమలు చేస్తూ 196, 197, 198 GO లను పాస్ చేసింది. తదనుగుణంగా చట్టం లో మార్పులు చేసింది. ప్రస్తుతం అమలులో ఉన్న ఇంటి అద్దె విలువ ఆధారంగా ఇంటి పన్ను విధించే పద్ధతిని రద్దు చేసి, ఆస్తి మూల(మార్కెట్) విలువ ఆధారంగా లెక్కించే ఆస్తి పన్నుగా మార్చి చట్టం చేసింది. ఈ చట్టం ప్రకారం నివాస గృహాలు, వాణిజ్య గృహాలు,

Scanned with CamScanner

ఖాళీ స్థలాలపై ఆస్తి పన్ను ఎన్నో రెట్లు పెరుగుతుంది. ఒకే సారి ఇంత భారీగా పెంచితే ప్రజల ఆగ్రహానికి గురవ్వ వలసి వస్తుందని, ఈ పెంపుదలను పాత పన్నుపై 15% కి పరిమితం చేసారు. ఇలా ప్రతి ఏడాది కొత్త ఆస్తి పన్ను స్థాయికి చేరుకునేదాకా పెంచుతారు. ప్రతి సంవత్సరం ఆస్తి విలువలు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ డిపార్ట్మెంట్ పెంచుతుంది. అంటే ప్రతి ఏడాది 15% కి తక్కువ కాకుండా ఆస్తి పన్ను పెరుగుతుందన్న మాట. ఐదేళ్లకు ఒకసారి పెంచే ఇంటి పన్ను ప్రతి ఏడాది పెరుగుతూ ఐదేళ్లకు రెట్టింపు అయ్యే ఆస్తి పన్ను పద్ధతికి మారింది. దీనికి అదనంగా 8% లైబ్రరీ సెస్సు చెల్లించాలి. ఇది పేద ప్రజలకు, అపార్ట్మెంట్ లలో నివసించే మధ్య తరగతి ప్రజలకు భరించలేని భారమవుతుంది.

ప్రతి ఇంటికి నీటి మీటరు బిగించి, దాని రీడింగ్ ఆధారంగా మంచి నీటి సరఫరా యొక్క ఆపరేషన్, మెయింటెనెన్స్ కి అయ్యే మొత్తం ఖర్చును ( కాస్ట్ టు కాస్ట్ ) పద్ధతిలో ప్రజల నుండి రాబట్టాలని ఈ చట్టం నిర్దేశిస్తుంది. దీని వల్ల మంచి నీటి ఛార్జీలు 3 నుండి 4 రెట్లు పెరుగుతాయి. ఇదే విధంగా చెత్త సేకరణ మరియు మురుగు నీటి సదుపాయాలకు కూడా యూజర్ ఛార్జీలు వసూలు చెయ్యాలని నిర్ణయించారు. ఈ చర్యలకు మూలం కేంద్ర ప్రభుత్వ ఆదేశాల్లో వుంది. కరోనా లాక్డౌన్ లో చిక్కుకున్న ప్రజల్ని ఆదుకోవడానికి బదులు పట్టణ సంస్కరణలను అమలు చేసి ప్రజలపై పెద్ద ఎత్తున భారాలు మోపాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ఆదేశాలు జారిచేసింది. పట్టణ సంస్కరణలు, విద్యుత్ సంస్కరణలు, Ease of doing business, One Nation – One Ration card విధానాలు అమలు చేస్తే అదనంగా ఋణం తీసుకోవడానికి అనుమతి ఇస్తానని ప్రకటించింది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దివాళా తీసిన స్థితిలో ఉండడం చేత ఈ ఆదేశాలు అమలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నవంబర్23,2020 వ తేదీన 196, 197, 198 జీవోలను జారీ చేసింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండు కలిసి స్థానిక సంస్థల హక్కులను హరిస్తున్నాయి.

ఈ GO లకు వ్యతిరేకంగా November 2020 నుండి January 2021 వరకు రాష్ట్రంలోని అన్ని పట్టణాలు, నగరాల్లో ప్రజలను చైతన్య పరచ డానికి రాష్ట్ర పౌర సంఘాల సమాఖ్య పెద్ద ఎత్తున కృషి చేసింది. సమాఖ్య నాయకులు శ్రీ Ch బాబురావు, శ్రీ MV ఆంజనేయులు మన విశాఖ నగరంలో కూడా వార్డ్ నివాస్ ఆధ్వర్యంలో 35 సదస్సులు నిర్వహించారు.

GVMC కమీషనర్ ఇచ్చిన ముసాయిదా నోటిఫికేషన్ :

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను అమలు చేస్తూ జీవీఎంసీ జనవరి 30 వ తేదీన స్పెషల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో 1976/2021 తీర్మానాన్ని ఆమోదించింది. ఈ తీర్మానం ఆధారంగా జూన్ 03, 2021 వ తేదీన ఆస్తి పన్ను నోటిఫికేషన్ జారీ చేసింది.

విశాఖ మ్యున్సిపల్ కార్పొరేషన్ (అధికార్ల) తీర్మానం 1976/2021 తేదీ 31.01.2021 లో నివాస గృహాలకు ఆస్తి మూలధన విలువలో 0.15%, నివాసేతర గృహాలకు 0.30% ఆస్తి పన్ను ప్రతిపాదించడ మైనది. ఖాళీ స్థలాలపై మూలధన విలువ లో 0.50% పన్ను ప్రతిపాదించారు. నివాస గృహాలకు ప్రతిపాదించిన పన్ను Break up - సాధారణ పన్ను 0.075%, నీటి పన్ను 0.012%, డ్రైనేజీ పన్ను 0.017%, లైటింగ్ పన్ను 0.009%, కన్సర్వెన్సీ పన్ను 0.037%. వెరసి మొత్తం 0.15%. ఈ మార్పులు 01.04.2021 తేదీ నుండి అమలు చేస్తారు. పన్ను చెల్లించడం ఆలస్యం అయినా, plan

Scanned with CamScanner

లేకపోయినా. డీవియేషన్ ఉన్నా భారీ పినాల్టీ లు వేస్తారు. వీటిపై అభ్యంతరాలు ఏమయినా ఉంటే జూలై 04 వ తేదీ లోగా GVMC ఆఫీసు లో దాఖలు పరచు కోవాలి.

ఇంటి పన్ను ఆస్తి పన్నుగా మార్చి నపుడు రాష్ట్ర ప్రభుత్వం టాక్స్ పేయర్స్ తో గాని. రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ లతో గాని. ఏ విధమైన స్టేక్ హోల్డర్స్ తో గాని చర్చించ లేదు. జీవీఎంసీ తీర్మానం చేసేటప్పుడు కూడా ఎవరి తోనూ సంప్రదించ లేదు. మార్చి 2021 లో ఎన్నికలు జరగనుండగా , జనవరి లో అధికారుల తీర్మానాన్ని ఆమోదించడం గమనించాలి. ఈ తీర్మానాన్ని జీవీఎంసీ కౌన్సిల్ ఎన్నికలు జరిగే వరకు రహస్యంగా ఉంచారు. నిజానికి. జనవరిలో తీర్మానం ఆమోదం పొందిన వెంటనే బహిరంగ పరచి ఉండాలి. తీర్మానాన్ని బహిరంగ పరచి ఉంటే దాని ప్రభావం ఎన్నికలపై కూడా ఉండేది. కానీ జీవీఎంసీ కౌన్సిల్ ఎన్నికలు పూర్తయి కొత్త కార్పొరేటర్లు. మేయర్ గారు అధికారం చేపట్టిన తర్వాత కూడా వారితో చర్చించ కుండా జీవీఎంసీ కమీషనర్ నేరుగా నోటిఫికేషన్ జారీ చెయ్యడం కూడా ప్రజాప్రతినిధులను బేఖాతరు చెయ్యడమే.

కోవిడ్ రెండో దశ ఉధృతంగా పెరిగి ప్రజల జీవితాలను కకావికలం చేసి. ప్రాణాలు బలి గొంటున్న వేళ. మరో పక్క రాష్ట్ర ప్రభుత్వం విధించిన కర్ఫ్యూ అమలు జరుగుతున్న వేళ జూన్ 3వ తేదీన ఈ ముసాయిదా నోటిఫికేషన్ జారీ చెయ్యడం అమానుషం. కోవిడ్ భయంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రజలు తమ అభ్యంతరాలను సమర్పించడానికి ప్రయత్నం చేశారు. కానీ. సచివాలయాలలో అభ్యంతరాలను తీసుకోలేదు. GVMC మెయిన్ ఆఫీసు లోనూ. జోనల్ ఆఫీసుల్లోనూ టపాల్స్ సెక్షన్ లో తీసుకోలేదు. సమర్పించిన అభ్యంతరాల కి అక్నాలడ్జ్మెంట్ గాని రశీదు గాని ఇవ్వలేదు. ఆన్లైన్ లో పెట్టు కుందామంటే mail id ని నోటిఫికేషన్ లో ఇవ్వలేదు. ఇలాంటి పరిస్థితుల్లో అభ్యంతరాలను పెట్టాలా ? వద్దా ? అనే సందేహంలో ప్రజలు చిక్కు కున్నారు.

వీటన్నింటినీ అధిగమించి కొంత మంది అభ్యంతరాలు తెలిపారు. 9297 మంది నుండి అభ్యంతరాలు తమకు అందినట్లు GVMC ప్రకటించింది. కొన్ని అభ్యంతర పత్రాలలో లిస్టు లున్నాయి. కొన్ని అపార్ట్మెంట్ అసోసియేషన్లు కాలనీల సంఘాలు తమ సభ్యులందరి తరపున వారి లెటర్ హెడ్ పైన అభ్యంతరాలు తెలిపాయి. వీటిని ఒక్కొక్క పత్రం గానే పరిగణిస్తారు. ఈ సభ్యులందరినీ లెక్కిస్తే చాల అధిక సంఖ్యలో అభ్యంతరాలు తెలిపినట్లు అర్ధమవుతుంది. పరిస్థితులు సాధారణంగా ఉంటే ఇంకా ఎక్కువ మంది అభ్యంతరాలను సమర్పించేవారు. ఆస్తి పన్ను పద్ధతి మార్పు. భారీ పెంపుదల ను తిరస్కరించాలని Change.org లో వేసిన రెండు పిటిషన్ల పై 6000 మంది పైగా సంతకాలు చేశారు. ఇంతే కాక వార్వా నివాస్ చేపట్టిన సంతకాల ఉద్యమంలో 10000 మంది సంతకాలతో మెమొరాండం మేయర్ గారికి సమర్పించాం. వీటిని బట్టి ప్రజల్లో దీనిపై ఉన్న వ్యతిరేకత అర్ధం చేసుకోవచ్చు. ప్రజా వ్యతిరేక ఆస్తి పన్ను ముసాయిదా నోటిఫికేషన్ ను విశాఖ ప్రజానీకం తిరస్కరించారు. ప్రజల నుండి తీవ్ర ప్రతిఘటన వెల్లువయింది. ఆగష్టు 07 వ తేదీన జరిగిన జీవీఎంసీ కౌన్సిల్ లో ప్రజల్లో తీవ్ర నిరసనకు గురయిన ఆస్తి పన్ను నోటిఫికేషన్ ఆమోదం పొందింది. అయితే. నివాస గృహాల మూల విలువపై పన్ను శాతాన్ని 0.15% నుండి0.12% కి జీవీఎంసీ తగ్గించింది.

కౌన్సిల్ నిర్ణయం అయిన తరువాత Break up - సాధారణ పన్ను 0.060%. నీటి పన్ను 0.010%. డ్రైనేజీ పన్ను 0.013%. లైటింగ్ పన్ను 0.007%. కన్సర్వెన్సీ పన్ను 0.030%. వెరసి మొత్తం 0.12%.

ఆస్తి పన్ను నోటిఫికేషన్ జూన్ 3 వ తేదీన జారీ చెయ్యడానికి ముందుగానే వార్వా నివాస్ ఈ సమస్యపై పోరాటాన్ని ప్రారంభించాయి. మార్చ్ 29 న కొత్తగా ఎన్నికయిన మేయర్ గారిని కలిసి విజ్ఞాపన పత్రం ఇచ్చారు. తొందరగా కౌన్సిల్ సమావేశాలు నిర్వహించి అత్యంత ప్రమాదకరమైన ఆస్తి పన్ను పద్ధతి మార్పుని తిరస్కరించాలని కోరారు. ఆ తర్వాత తెలుగు దేశం పార్టీ ఫ్లోర్ లీడర్ అయిన శ్రీ పీలా శ్రీనివాస్ రావు గారికి కూడా ఇదే డిమాండ్ తో వినతి పత్రం

Scanned with CamScanner

అందించారు. ఆస్తి పన్ను రద్దు చెయ్యాలని. ఇంటి పన్ను నే కొనసాగించాలని వార్డు నివాస్ తీవ్రంగా పోరాడాము. రాష్ట్ర పట్టణాభివృద్ధి మంత్రి శ్రీ బొత్స సత్యనారాయణ గారిని విజ్ఞప్తి చేశాము. పాత పన్ను పై 15% మాత్రమే పెంచుతామని. దీనిపై రాద్ధాంతం చెయ్యవద్దని అయన అన్నారు. అయితే ఈ 15% కూడా ప్రతి ఏడాదీ పెంచడం అన్యాయమనే విషయం పై స్పందించ లేదు. నగరం లోని మేధావులతో సంప్రదించి. వారిని పాల్గొనేలా చేసి రెండు వెబినార్లు నిర్వహించాము. ఈ క్రమంలో ఛాంబర్ అఫ్ కామర్స్ (వైసీసీ) తోనూ. MSME అసోసియేషన్ VASSAVI ల మద్దతు సమీకరించాము.

ఒక పక్క కరోనా రెండవ దశ తీవ్రంగా ఉన్నప్పటికీ. పట్టణ ప్రజలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేస్తున్న దాడిని వివరిస్తూ సిటీ వ్యాప్తంగా సమావేశాలు. నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. కరోనా మరియు ఇతర కారణాల చేత జీవీఎంసీ ఆఫీస్ కు రాలేని వారు ఆన్లైన్ లో తమ అభ్యంతరాలను పంపించడానికి జీవీఎంసీ కమీషనర్ మెయిల్ చిరునామా ను నోటిఫికేషన్ లో ఇవ్వలేదు. 78 వ వార్డు కార్పొరేటర్ బి గంగారావు గారి సహాయం తో ఆ చిరునామాను సంపాదించి ప్రజలకు తెలియజేశాము.

ప్రజలను చైతన్యపరచడానికి వ్యవధి తక్కువగా ఉన్నందున జూన్ 27 న ఆన్లైన్ వెబినార్ నిర్వహించారు. పీపుల్ ఫర్ ఇండియా ఫోరమ్ చొరవతో జులై 02 వ తేదీన రెండవ వెబినార్ కూడా నిర్వహించారు. ఈ వెబినార్లకు ప్రముఖ వ్యక్తులను. సిటీ నలు మూలలా అపార్ట్మెంట్స్. కాలనీ లలో పని చేస్తున్న నాయకులను. కార్మిక సంఘాల నాయకులను. APFERWAS నాయకులను. IT పారిశ్రామిక వేత్తలను. వ్యాపార సంఘాలను. లాయర్ల సంఘాలను ఆహ్వానించారు. ప్రజలు మహమ్మారి రెండవ దశ వలన అనేక బాధలకు గురవుతున్నారని దేశంలో చాల ప్రభుత్వాలు పన్నులను కొంత కాలం నిలిపి వెయ్యడం గానీ. రాయితీలు ఇవ్వడం గానీ చేస్తున్నాయి. అదే సమయంలో మన రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై ఆస్తి పన్ను పద్ధతి మార్చి విపరీతంగా భారాలు మోపడం అన్యాయమని. ఇది రాజ్యాంగ విరుద్ధం మరియు అసంబద్ధమని వార్డు నివాస్ సంయుక్తంగా నిర్వహించిన వెబినార్ లో వక్తలు అన్నారు.

EAS Sarma, Former Energy Secretary, Govt of India & Convenor, Forum for Better Visakha :

నగరంలో రెవెన్యూ ఆదాయం పెంచుకోవడానికి క్రమశిక్షణతో పన్ను చెల్లించే వారిపై మరిన్ని భారాలు పెంచడం తగదు. ఎగ్గొట్టే వారి నుండి వసూలు చేసే విధానాలు కఠినతరం చెయ్యాలి. గంగవరం పోర్టు. హిందూజా పవర్ ప్రాజెక్ట్ వంటి కంపెనీలకు ఆస్తి పన్ను రాయితీ లిచ్చారు. అన్ని రకాల మౌలిక సదుపాయాలను GVMC ఏర్పాటు చేస్తూ. పన్ను రాయితీ లు ఎందుకివ్వాలి ? ఆ భారాలను మనపై ఎందుకు మోపాలి ? తమ బస్సులు. కార్ల పార్కింగ్ కోసం నగర రోడ్లను విచ్చలవిడిగా వాడుకుంటున్న కార్పొరేట్ విద్యా సంస్థలు. ఆసుపత్రులు. హోటల్స్ నుండి అధిక పన్నులు వసూలు చెయ్యాలి. సామాన్యులను ఇబ్బందులకు గురి చెయ్యకుండా. ఇలా అనేక మార్గాల్లో GVMC ఆదాయం పెంచుకోవచ్చు.

ఆస్తి పన్ను నోటిఫికేషన్ పై EAS శర్మ గారు జీవీఎంసీ కమీషనర్ కి 3 మెమొరాండంలు రాసి తమ అభ్యంతరాన్ని తెలియ జేశారు.

జూన్ 29 వ తేదీన సిటీ లోని అన్ని జోన్ల వద్ద వార్డు. నివాస సంఘాలు ధర్నాలు నిర్వహించారు. జులై 01 వ తేదీన సిరిపురం లో వున్న వైజాగ్ ఛాంబర్ అఫ్ కామర్స్ ఆఫీస్ లో వారి సహకారం తో ప్రెస్ మీట్ నిర్వహించాము. కౌన్సిల్

Scanned with CamScanner

సమావేశానికి ముందుగా దాదాపు 40 మంది కార్పొరేటర్లను కలుసుకొని వినతి పత్రాలు సమర్పించి మద్దతు కోరాము. మేయర్ గారిని. గాజువాక MLA శ్రీ తిప్పల నాగిరెడ్డి గారిని వాయిస్ అఫ్ గాజువాక వారి సహకారం తో . వారి సమావేశంలో 8 మంది కార్పొరేటర్ల సమక్షంలో విజ్ఞప్తి చేశాము. 78 వ వార్డు కార్పొరేటర్ శ్రీ బి గంగారావు గారు 24 గంటలు నిరాహార దీక్ష చేసారు. ఈ దీక్ష కి వార్వా నివాస్ మద్దతు తెలిపారు.

ఈ కార్యక్రమాల వలన ప్రజల్లో ఆస్తి పన్ను పట్ల చైతన్యం కలిగింది. ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించారు. ప్రజల వ్యతిరేకత చూసి రాజకీయ పార్టీలు కూడా ఈ సమస్య పట్ల దృష్టి సారించ వలసి వచ్చింది. సీపీఎం పార్టీ మొదటి నుండి ఈ పన్ను మార్పులను వ్యతిరేకిస్తూ కార్యక్రమాలు నిర్వహించింది. సిపిఎం. సిపిఐ. తెలుగు దేశం. జనసేన కార్పొరేటర్లు కూడా ఆస్తి పన్నును వ్యతిరేకిస్తూ ఆగష్టు 08 న జీవీఎంసీ గాంధీ బొమ్మ వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించి కౌన్సిల్ లోకి వెళ్లారు. అదే రోజు వార్వా నివాస్ పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన నిర్వహించింది.

మన పోరాటం కౌన్సిల్ లో ప్రతిధ్వనించింది. కౌన్సిల్ లో ప్రతిపక్ష కార్పొరేటర్లు అందరూ పన్ను మార్పులను తీవ్రంగా వ్యతిరేకించారు. అధికార పక్షం నోరు మెదప లేక పోయింది. డిఫెన్సు లో పడింది. కానీ వారి అధిష్టానం ఆదేశాలకే తలూపింది. అయితే ప్రజాగ్రహానికి తలొగ్గి ఆస్తి పన్ను లో కొంత మేరకు అంటే 0.15 % నుండి 0.12% కు తగ్గించ వలసి వచ్చింది.

ఆగష్టు 2021 లో నిర్ణయించిన ఆస్తి పన్ను 01.04.2021 నుండి అమలు చేసారు. ముందే చెల్లించిన వారికీ పెరిగిన పన్ను చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. మరల 01.04.2022 వ తేదీ నుండి మరో 15% పెంచి వెబ్సైటు లో పెట్టారు. అంటే ఆగష్టు 2021 నుండి ఏప్రిల్ 2021 లోగా చక్రవడ్డీ ప్రకారం 32% పెరిగింది. నోటిసులన్నింటిలోను అన్ఆథరైజ్డ్ కన్స్ట్రక్షన్ పినాల్టీ (UCP)విధించారు. ఇంతవరకు లేని UCP ఇప్పుడు అదనపు నిర్మాణాలు చెయ్యకుండా ఎందుకు విధించారు ? అనే దానికి సమాధానం లేదు. VUDA. TPT. Housing Board వంటి సంస్థలు ఆమోదించి కేటాయించిన ఇళ్లకు కూడా ఎందుకు UCP విధించారు అని అడిగితె అర్థం లేని సమాధానాలు ఇస్తున్నారు. ప్లాన్లు. ఆధార్ కార్డు. ప్లాన్ అప్రూవ్డ్ ప్రొసీడింగ్స్ . ఇలా చాల రిక్వైర్మెంట్స్ ప్రతి వారిని అడుగుతున్నారు. లైబ్రరీ సెస్సు 8% వసూలు చేస్తున్నారు. కాని. లైబ్రరీ సంస్థకు చెల్లించడం లేదు. కాబట్టి. ఇంత వరకు వసూలు చేసిన లైబ్రరీ సెస్సు టాక్స్ చెల్లించిన వారికి తిరిగి ఇచ్చేయాలి. కొత్తగా సెస్సు వసూలు చెయ్యరాదు.

వ్యాపార వాణిజ్య వర్గాల వారిని కూడా ఇలాగె వేధిస్తున్నారు. ఇంతే కాకుండా గతం లో షాప్ లకు. చిన్న పరిశ్రమలకు ఆటోనగర్ లో కేటాయించిన స్థలాల్లో సగం స్థలం విలువ ప్రభుత్వానికి చెల్లించాలని. లేనట్లయితే కంపెనీ మూసేసి. ఉరవతలికి వెళ్లిపోవాలని ఆదేశిస్తున్నారు. అన్ని వర్గాల వారిని ఇలా వేధిస్తే అభివృద్ధి ఎక్కడ సాధ్యం అవుతుంది ?

ఆస్తి పన్నులో కన్సర్వన్సీ పన్ను వసూలు చేస్తున్నారు. ఈ పన్ను చెత్త నిర్మూలనకు ఉద్దేశించినది. కానీ. ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ చార్జీలు 120/- గా జీవీఎంసీ నిర్ణయించింది. దీని వల్ల రెట్టింపు పన్నులు చెల్లించ వలసి వస్తుంది. వీధి కుళాయిలు బంద్ చేసారు. ప్రతి ఇంటికి నీరు అందించడం లేదు. ప్రజలు బోర్ నీరు. వాటర్ బాటిల్స్ పైన ఆధార

Scanned with CamScanner

పడుతున్నారు. వాటర్ కనెక్షన్ ఇచ్చిన చోట వారు వాటర్ చార్జీలు చెల్లిస్తున్నారు. ఇవన్నీ ఇలా ఉండగా వాటర్ టాక్స్ ని ఆస్తి పన్ను లో భాగంగా ఎందుకు అదనంగా వసూలు చేస్తున్నారు ?

వాటర్ టాక్స్, కన్సర్వన్సీ టాక్స్, సెవెరేజ్ టాక్స్ .... ఇలా అడ్డగోలుగా ఆస్తి పన్నులో కలిపి వసూలు చేస్తున్నారు. మరల వాటర్ చార్జీలు, మురుగు నీటి చార్జీలు, చెత్త సేకరణ చార్జీలు అదనంగా వసూలు చేస్తున్నారు. ఇలా పన్నులు, చార్జీలు రెండూ వసూలు చేసి ప్రజల నడ్డి విరుస్తున్నారు. ఏ విధంగా చూసినా ఆస్తి పన్ను విధానాన్ని త్రిప్పి కొట్టాలి. దీనికి అన్ని రంగాలను కలుపుకొని పోరాడడం ఆవశ్యకం.

చెత్త పన్ను: GO number 196,197 లలో చెప్పినట్లుగా యూజర్ చార్జీలు అమలు చెయ్యడానికి జీవీఎంసీ 23.06.2021 వ తేదీన తీర్మానం 146/2021 ను ఆమోదించింది. దీని ప్రకారం నివాస గృహానికి నెలకు రూ.120/- లు, నివాసేతర గృహాలకు నెలకు రూ .150/- నుండి రూ.15000/- వరకు విధించారు. ఆస్తి పన్నులో కన్సర్వన్సీ పన్ను ఉండడం చేత ఇది అదనపు భారం. దీన్ని అన్ని సెక్షన్ల ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. జీవీఎంసీ కి చెత్త సేకరణ చార్జీలు చెల్లించడానికి ప్రజానీకం తిరస్కరిస్తున్నారు.

మురికివాడల్లోని గృహాలకు రూ.60/- లకు తగ్గిస్తామని డిసెంబర్ 02 న కౌన్సిల్ సమావేశంలో తెలిపారు. కానీ ఇంత వరకు దీనిపై తుది నిర్ణయం తీసుకోలేదు. ప్రతి కౌన్సిల్ సమావేశం పన్నులు, చెత్త పై యూజర్ ఛార్జీల సమస్యలతో అట్టుడుకుతోంది.

ప్రజలను భయపెట్టి, బెదిరించి చెత్త పన్ను వసూలు చెయ్యాలని సచివాలయ వాలంటీర్లకు, శానిటరీ సూపర్వైజర్ లకు జోనల్ కమిషనర్లు ఆదేశాలిచ్చారు. దీనితో వారు అపార్ట్మెంట్ వాసులపై వత్తిడి పెంచారు. చెత్త ఇళ్ళ ముందు డంప్ చేస్తామని, వృద్ధాప్య పింఛన్లు ఆపేస్తామని, తాగునీటి సరఫరా ఆపేస్తామని మొదలైన బెదిరింపులకు ప్రజలను గురి చేశారు. చెత్త పన్ను వసూలు పెంచకపోతే క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని సిబ్బందిని బెదిరించారు. నవంబర్ 2021 నుండి వసూలు చెయ్యడానికి జీవీఎంసీ ప్రయత్నిస్తున్నప్పటికీ మార్చి 2022 వరకు 10% మాత్రమే వసూలు చెయ్య గలిగింది. ఇంతగా బెదిరించి నప్పటికీ మే నెల వరకు వసూలు 18% మించలేదు.

మరి 82% చెల్లించడానికి ఒప్పుకోలేదు. అయినా చెత్త పన్ను కొనసాగించడం అంటే ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేసినట్లే.

Scanned with CamScanner